# ఎన్నికల్లో బూత్ కార్యకర్తలది కీలకపాత్ర



బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

- బూత్ కార్యకర్తల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా
- అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 31 : ఎన్నికల్లో బూత్ కార్యకర్తలది కీలకపాత్ర అన్నారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి, అమల వుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని అన్నారు. జిల్లాకేంద్రంలోని వైస్రాయ్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బూత్ కార్యకర్తల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జరగని అభివృద్ధి కేవలం తొమ్మిదేండ్లలో జరిగిందని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఇంటికీ ఉచితంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ ఇస్తామని అన్నారు. ప్రత్యేక వాటర్ ఫీడర్ లైన్‌ను ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తున్నా మని చెప్పారు. నగరంలో సమీకృత కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయం, యువతకు ఉద్యోగాల కోసం ఐటీ హబ్ నిర్మించడంతోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. జిల్లాకేంద్రంలోని రైల్వేకమాన్ వద్ద రూ.25 కోట్లతో ఆర్‌యూబీ నిర్మించి వర్షపు నీరు నిల్వకుండా, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టామని అన్నారు.

**కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా..**

మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాక ర్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. నగరంలో ఆయన విలేకరు లతో మాట్లాడారు. సౌమ్యుడిగా పేరుపొందిన ప్రభాకర్ రెడ్డిపై దాడి సిగ్గుచేటని అన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సాధన కోసం సీఎం కేసీఆర్ శాంతియుతంగా పోరాటం చేశారని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాంతియుత పాలన కొనసాగిస్తు న్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్త సిట్టింగ్ ఎంపీ మీద దాడి ఘటనపై కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాక్షేత్రంలో పోరాడాలి తప్ప.. ఇలా హత్యా రాజకీయాలు చేయడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ అధి కారంలోకి వస్తే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న 1995-96 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు

జక్రాన్‌పల్లి, అక్టోబర్ 31 : మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల 1995–96 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని రోజంతా సంతోషంగా గడిపారు. తమకు విద్యాబు ద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు నర్సాగౌడ్, డాక్టర్ అశోక్ శర్మ, వి. ప్రభాకర్‌రెడ్డి, వెంక టయ్య, వై. నర్సయ్య, లక్ష్మీనారాయణ, మురళీధర్‌తో పాటు 35 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవాలకు పీపీఆర్ వ్యాధి నివారణ టీకాలు

సిరికొండ, అక్టోబర్ 31 : మండలకేంద్రంలో పశువైద్యాధికారి బాబూరావు ఆధ్వర్యంలో మేకలు, గొర్రెలకు పీపీఆర్ వ్యాధి టీకాలను మంగళవారం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 753 గొర్రెలు, మేకలను టీకాలు వేశా మని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్, సతీశ్, పశుమిత్రలు మమత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాలకు తరలిన వివిధ కుల సంఘాల సభ్యులు

సిరికొండ/ ఇందల్వాయి, అక్టోబర్ 31 : డిచ్‌పల్లిలోని ఎస్ఎల్‌జీ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన ఎంబీసీ కులాల ఆత్మీయ సమ్మేళనానికి సిరికొండ నుంచి మేదరి, రజక కులస్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. డిచ్‌పల్లిలోని జీ కన్వె న్షన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఇందల్వాయి నుంచి ముదిరాజ్ కులస్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షే మాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని.. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆయా కుల సంఘాల సభ్యులు ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా ఎల్లమ్మ ఉత్సవాలు

ఇందల్వాయి, అక్టోబర్ 31 : మండలంలోని సిర్నాపల్లిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఎల్లమ్మ ఉత్సవాలను నిర్వహిస్తామని ఉపసర్పంచ్ నవీన్‌గౌడ్ తెలిపారు. డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## అత్తింటి వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

నిజామాబాద్ క్రైం, అక్టోబర్ 31 : భర్త, అత్తింటి వారు అదనపు కట్నం కోసం పెట్టే వేధింపులు తాళలేక ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. నాలుగో టౌన్ ఎస్సై సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లాకేంద్రానికి చెందిన వనిత (31)కు నిజామాబాద్ నగరం లోని ఎల్లమ్మగుట్టకు చెందిన వరుణ్‌గౌడ్‌తో తొమ్మిదేండ్ల క్రితం వివాహం జరిగింది. నగరంలోని పీహెచ్‌సీలో అవుట్‌సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న వని తకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అదనపు కట్నం కోసం అత్తింటివారు తరచూ ఇబ్బంది పెట్టడంతో రెండు, మూడు సార్లు పెద్దల సమక్షంలో పంచాయితీలు పెట్టి వారి మధ్య సయోధ్య కుదిర్చారు. అయినా తీరు మారకపోవడం, రెండు రోజులుగా గొడవలు కావడంతో మనస్తాపం చెందిన వనిత ఆత్మహత్యకు పాల్పడింది. వనితను భర్తవరు ణ్‌గౌడ్‌తోపాటు అత్త,మామలు గంగలక్ష్మి, గంగారాం, ఆడబిడ్డలు మమత, షాలిని, వారి భర్తలు వేధింపులకు గురిచేయడంతోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తండ్రి బాలరాజ్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జాతీయస్థాయి మందారం కథల పోటీ ఫలితాలు విడుదల

నిజామాబాద్ కల్చరల్, అక్టోబర్ 31 : జాతీయస్థాయి మందారం కథల పోటీలు– 2023 ఫలితాలను మంగళవారం మందారం సాహిత్య సమాఖ్య కన్వీ నర్ దారం గంగాధర్ విడుదల చేశారు. శ్రీమతి కొవ్వూరి పుష్పాదేవి (విజయ వాడ) రచించిన నీరు లేని నది ప్రథమ బహుమతి, కేవీ సుమలత (గుడివాడ) జీవనసాఫల్యం ద్వితీయ, సంబరాజు లీల (హైదరాబాద్) గృహదేవత తృతీయ బహుమతికి ఎంపికైనట్లు వెల్లడించారు. వీటితో పాటు ఉప్పులూరి మధుపత్ర శైలజ (హైదరాబాద్) ఎవరు దోషి, వీనాక్షి శ్రీనివాస్ (కాకినాడ) వార్తా విశేషాలు, సింహ ప్రసాద్ (హైదరాబాద్) ఉనికి, బమ్మిడి వెంకటేశ్వర్లు (హైదరాబాద్) మనసు మందారం, వసుంధర (హైదరాబాద్) పెద్దరికం, పొత్తూరి రామరాజు (కాకినాడ) మట్టి రంగుపూలు, కళాగోపాల్ (నిజామాబాద్) మనుష్యరుణం ప్రోత్సాహక బహుమతులకు ఎంపికైనట్లు వివరించారు. త్వరలోనే బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని పేర్కొన్నారు.

## బాజిరెడ్డికి మద్దతుగా ఉంటాం



సమావేశంలో మాట్లాడుతున్న భవన నిర్మాణ రంగ కార్మికులు

డిచ్‌పల్లి, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు తామంతా మద్దతుగా ఉంటామని మండల భవన రంగ కార్మికులు స్పష్టంచేశారు. మండల కేంద్రంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. రూరల్ నియోజకవర్గాన్ని బాజిరెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, అన్ని వర్గాలను ఆదరించారని అన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి, ఎమ్మెల్యే బాజిరెడ్డిపై ఉన్న అభిమానంతో ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నల్లవెల్లి సాయిలు, భవన నిర్మాణ రంగ కార్మిక ప్రతినిధులు శ్రీను, మల్లికార్జున్, మురళి, మాలాద్రి, సాయి, గోపి, సందీప్, నారాయణ, కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పోచారానికి మద్దతుగా ప్రచారం



మోస్రాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మోస్రా (చందూర్), అక్టోబర్ 31 : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి సూచనల మేరకు మోస్రా మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ముమ్మర ప్రచారం చేశారు. బీఆర్ఎస్ బాన్సువాడ ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బాన్సువాడలో స్పీకర్ చేపట్టిన అభివృద్ధితోపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు.

## చేపపిల్లల విడుదల

మోస్రా (చందూర్), అక్టోబర్ 31 : మోస్రా మండల కేంద్రం లోని పెద్దచెరువు, మాసాని చెరువుల్లో అధికారులు చేపపిల్లలను మంగళవారం విడుదల చేశారు. 1,18,540 చేపపిల్లలను చెరువుల్లో వదిలినట్లు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి ఇంతి యాజ్ మహమూద్ ఖాన్, ఎంపీడీవో భారతి, కార్యదర్శి ప్రేమ్, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



భారీ చేపను చూపుతున్న జాలర్లు

## భారీ మీనం @ 16 కిలోలు

ధర్పల్లి, అక్టోబర్ 31 : మండలంలోని రామడుగు ప్రాజెక్టులో జాలరులకు భారీ చేప దొరికింది. మంగళవారం ప్రాజెక్టుకు వెళ్లిన జాలరులకు సుమారు 16 కిలోల బొచ్చ రకానికి చెందిన చేప చిక్క డంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. ఆ చేపను ధర్పల్లి మార్కెట్‌లో విక్రయించేందుకు తీసుకురాగా.. స్థానికులు ఆసక్తిగా తిలకించారు.

# బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

**పార్టీలోకి 200 మంది బీజేపీ కార్యకర్తలు**



పార్టీలో చేరుతున్న వారికి గులాబీ కండువా కప్పుతున్న ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్

ధర్పల్లి, అక్టోబర్ 31 : మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మండలానికి చెందిన బీజేపీ కార్యకర్తలు సుమారు 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభి వృద్ధి, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితు లమై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సంద ర్భంగా బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సైతం కార్య కర్త స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు, మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్‌రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాల్‌రాజ్, బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు మహిపాల్‌యాదవ్, మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, మాజీ చైర్మన్ జీయర్ కిశోర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండ చంద్రశేఖర్, ఎంపీటీ సీలు పెంట గంగాధర్, మాజిద్, నాయకులు రంజిత్, శ్రీనివాస్, పోతరాజు, గంగారెడ్డి, భారతీ రాణి తదితరులు పాల్గొన్నారు.